అంతా రామమయం..

మాంగళ్యాన్ని చూపిస్తున్న అర్చకుడు

నాగర్‌కర్నూల్‌లోని రామాలయంలో పాల్గొన్న భక్తులు

- **వైశంగా సీతారాముల కల్యాణం**

జిల్లాలోని అన్ని మండలాల్లో శ్రీరామనవమి వేడుకలను కనులపండువగా నిర్వహించారు. బుధవారం శ్రీరామనవమి పురస్కరించుకు ని సీతారాములకల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రా మాల్లో ఆలయ ఆవరణ ఎదుట ప్రత్యేకంగా మండపాలను ఏర్పాటు చేసి రంగురంగుల పుష్పాలతో అలంకరించారు. ఉత్సవ మూర్తులకు జీలకర్ర బెల్లం ముత్యాల తలంబ్రాలతో శాస్త్రోక్తంగా అర్చకుల ఆధ్వర్యంలో కమనీయంగా నిర్వహించారు. నాగర్‌కర్నూల్‌లో రాంనగర్‌కాలనీలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్‌రెడ్డి దంపతులు, ఎమ్మెల్సీ హైకోర్టు న్యాయమూర్తి మాధవిదేవి, హనుమంత్‌రెడ్డి దంపతులు పాల్గొని స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. వేడుకల్లో ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, జిల్లా జడ్జి రాజేశ్‌బాబు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఊర్కొండపేట పబ్బతి ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం వేడుకలను నిర్వహించారు. వెల్దండలో మండల కేంద్రంలో ఎమ్మెల్యే కశిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కొల్లాపూర్‌లో పట్టణంలోని రామమందిరంలో మంత్రి జూపల్లికృష్ణారావు ప్రత్యేక పూజలు చేశారు. శిరుసనగండ్ల సీతారాముల కల్యాణోత్సవం అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఈ వేడుకలో ఎంపీ రాములు, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కశిరెడ్డి నారాయణరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, బీజేపీ నాయకుడు ఆచారి హాజరుకాగా, కల్యాణాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చారు.కార్యక్రమంలో సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి దంపతులు, మాజీ ఎమ్మెల్యే గువ్వలబాల రాజు సతీమణి గువ్వల అమల, ఎంపీపీ గుండె నిర్మలావిజేందర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీలు పాల్గొన్నారు. వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లిలో బుధవారం సీతారాముల కల్యాణోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి సతీమణి గీతారెడ్డి, సోదరుడు కృష్ణారెడ్డి హాజరై మొక్కులు తీర్చుకున్నారు.

– నెట్‌వర్క్ , నాగర్‌కర్నూల్ ..

వంగూరు : కొండారెడ్డిపల్లిలో నిర్వహించిన కల్యాణోత్సవంలో పాల్గొన్న సీఎం సతీమణి గీతారెడ్డి, సోదరుడు కృష్ణారెడ్డి


కొల్లాపూర్‌లో రామాలయంలో పూజలు చేస్తున్న మంత్రి జూపల్లికృష్ణారావు

కారు ఢీకొని యువకుడు మృతి

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 17: కారు, బైక్ ఢీకొని ఓ యువకుడు మృతి చెందిన ఘటన జిల్లా కేంద్రంలోని వెలమ ఫంక్షన్‌హాల్ ఎదుట చోటుచేసుకున్నది. మండలం చందుబట్లకు చెందిన శివ(23) బైక్‌పై బుధవారం సాయంత్రం జిల్లాకేంద్రం వైపు వస్తుండగా వెలమఫంక్షన్‌హాల్ ఎదుట ఎదురుగా వస్తున్న కారు ఢీకొన్నది. ప్రమాదంలో శివ అక్కడిక క్కడే మృతి చెందాడు. గమనించిన స్థానికులు జిల్లా దవాఖానకు తరలించారు. కాగా ప్రమాదానికి కారణమైన కారును అక్కడే వదిలేసి డ్రైవర్ పరారయ్యాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోవర్ధన్ తెలిపారు.

బీఆర్ఎస్ ప్రచార రథాలు ప్రారంభం

కొల్లాపూర్, ఏప్రిల్ 17: కొల్లాపూర్ పట్టణంలో బుధవారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు మద్దతుగా పార్టీ నాయకులు ఎన్నికల ప్రచార రథాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు కట్టా శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కాటం జంబులయ్య, రైతు సమన్వయ సమితి మండల మాజీ అధ్యక్షుడు నిరంజన్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఆరుగ్యారెంటీ పథకాలను అమలు చేస్తామంటూ కాంగ్రెస్ నాయకుల మాటలకు మోసపోయిన ఓటర్లు ఆ పార్టీ పై అసహనంతో ఉన్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే రైతులకు సాగునీరు, కరెంట్ కోత, ప్రజలకు తాగునీటి సమస్య మొదలయ్యాయన్నారు. వాటిని పరిష్కరంచడంలో సీఎం రేవంత్‌రెడ్డి విఫలమయ్యారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్పీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ తిప్పరాజుల నర్సింహ, నాయకులు బిజ్జ వేణు, విక్రంపాషా, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో ప్రచార రథాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఘనంగా మర్రి జనార్దన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నాగర్‌కర్నూల్‌లో కేట్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

- **కేక్ కట్ చేసి స్వీట్లు పంచిన బీఆర్ఎస్ శ్రేణులు**

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 17: నాగర్‌కర్నూల్ మాజీ శాసనసభ్యుడు, ఎంజేఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మర్రి జనార్దన్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆయన నివాసం వద్ద బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా పేదల పెన్నిది మర్రి జనార్ధన్‌రెడ్డి అని ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో నాగర్‌కర్నూల్ నియోజకవర్గం ప్రజలకు సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భాస్కర్‌గౌడ్, వెంకట్రాములు, తిరుమల్‌యాదవ్, పాషా, పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

తాడూరులో..

తాడూరు, ఏప్రిల్ 17 : మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యత్మతాపూర్‌లో ఎంపీటీసీ, ఎంపీటీసీల సంఘం మండలాధ్యక్షుడు ఆలూరి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో, ఇంద్రకల్, ఆకునెల్లికుదురు, పాపగల్, మేడిపూర్, తుమ్మలసూర్, చర్లతిరుమలాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, ఏప్రిల్ 17 : మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేపట్టారు. నియోజకవర్గాన్ని అన్ని రకాల అభివృద్ధి చేసిన మర్రి జనార్దన్‌రెడ్డి ఆయురారోగ్యాలతో మరింత కాలం ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్, ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వేణుగోపాల్‌గౌడ్, నాయకులు జైపాల్‌రెడ్డి, స్వామి, అయూబ్ పార్టీ ఇతర కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాడూరు: యత్మతాపూర్‌లో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తిమ్మాజిపేటలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఓటును అమ్ముకోవద్దు

అమ్రాబాద్, ఏప్రిల్ 17: డబ్బు, మద్యానికి ఓటును అమ్ముకోవద్దని జైహో రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మేశ్వర్ దున్న ఓటర్లకు సూచించారు. బుధవారం ఆయన వివిధ ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఓటును అమ్ముకోవద్దంటూ గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డబ్బుకు, మద్యానికి ఓటు అమ్ముకుంటే బతికున్నా శవంతో సమానమన్నారు. ఎన్నికల్లో రాజకీయ నాయకులు చూపే డబ్బుకు ఆశపడి ఓట్లు వేస్తే మనం మోసపోవడం ఖాయమన్నారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల నైతిక ప్రవర్తన, అర్హత, నిబద్ధత, సమర్థత మొదలగు అంశాలను పరిశీలించి ఓటు వేయాలన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటర్ల బాధ్యతను చాటి చెబుతూ జైభారత్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా ఓటర్లకు అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు మహేశ్, శంకర్, రాజు, వెంకటయ్య, లింగమయ్య, లక్ష్మి, నారాయణ వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

శిథిలావస్థలో ఎంజీకేఎల్ఐ డెలివరీ సిస్టం

- జొన్నలబొగుడ రెండో లిప్టు వద్ద కొట్టుకుపోయిన కాంక్రీట్ పనులు
- మరమ్మతులు చేపట్టాలని కోరుతున్న రైతులు

కోడేరు, ఏప్రిల్ 17 : జిల్లా వరప్రదాయిని అయిన మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం (ఎంజీకేఎల్ఐ) జొన్నల బొగుడ వద ఉన్న రెండో లిప్టు డెలివరీ సిస్టం శిథిలావస్థకు చేరుకున్నది. జిల్లాలోని 3.50లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ఎంజీకేఎల్ఐ పథకం నిర్మాణంలో భాగంగా కోడేరు మండలం ఖానాపూర్ శివారులో నిర్మితమైన జొన్నలబొగుడ రిజర్వాయర్ రెండో లిప్టు వద్ద 2008లో నవయుగ ఇంజినీరింగ్ కంపెనీ వారు 200మీటర్ల పొడవునా డెలివరీ సిస్టంను నిర్మాణం చేశారు. రెండో లిప్టు పంపు హౌస్ నుంచి 5మోటర్ల ద్వారా నీటిని ఈ డెలివరీ సిస్టంలో ఎత్తిపోయగా ఆ నీళ్లు జొన్నలబొగుడ రిజర్వాయర్‌లోకి వెళ్లే విధంగా నిర్మాణం చేశారు. అయితే 2016లో రెండో లిప్టును ప్రారంభించిన అప్పటి ప్రభుత్వం జాతికి అంకితం చేసింది. నాటి నుంచి రెండు నెలల కిందటి వరకు రిజర్వాయర్‌లోకి పంపుల ద్వారా నీటిని ఎత్తిపోశారు. నీటి ఉధృతికి డెలివరీ సిస్టంలోని దాదాపు 1500 మీటర్ల వరకు సిమెంట్ పనులు కొట్టుకుపోయింది. అలాగే డెలివరీ సిస్టం ఎడమ వైపున ఉన్న గోడ కొంత వరకు సిమెంట్ కూడా నీటి తాకిడికి కొట్టుకుపోయి శిథిలావస్థకు చేరింది. ఇప్పటికిప్పుడు నీటిని వదిలితే మట్టి గోడలు అంతా కొట్టుకుపోయి తీవ్రనష్టం కలిగిస్తాయని రైతులు పేర్కొంటున్నారు. వర్షాకాలం రాకముందే శిథిలమైన డెలివరీ సిస్టం వద్ద వెంటనే మరమ్మతులు చేయాలని రైతులు కోరుతున్నారు.

ఎంజీకేఎల్ఐ రెండో లిప్టు వద్ద శిథిలమైన డెలివరీ సిస్టం.

గడ్డివాము దగ్ధం

బిజినపల్లి, ఏప్రిల్ 17: మండలంలోని చిన్నపీరు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని డాకు తండాలో గడ్డివాము దగ్ధమైన ఘటన బుధవారం చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం డాకు తండాకు చెందిన రైతు పిక్లా తన పొలం వద్ద నిల్వ ఉంచిన గడ్డివాము ప్రమాదవశాత్తు నిప్పంటుకొని దగ్ధమైనట్లు తెలిపారు. ప్రమాదంలో రూ. 30 వేల విలువగల పశుగ్రాసం దగ్ధమైందన్నారు.

చలివేంద్రం ప్రారంభం

కల్వకుర్తి, ఏప్రిల్ 17 : సిరుసనగండ్ల సీతారాముల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయానికి వచ్చే భక్తుల దాహార్తి తీర్చేందుకు బుధవారం ఆలయం వద్ద ఇన్‌సెక్టిసైడ్స్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. భక్తులకు తాగునీరు అందజేశారు. కార్యక్రమంలో కంపెనీ ఆర్ఎం శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జవాన్ల సేవలు వెలకట్టలేనివి

- **ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి**

వెల్దండ, ఏప్రిల్ 17 : భారత సరిహద్దులో ప్రాణాలు సైతం లెక్క చేయకుండా సైనికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చెదురుపల్లికి చెందిన భారత ఆర్మీ జవాన్ కుచేలుడు పదవీ విరమణ పొందారు. దీంతో సన్మాన సభ బస్టాండ్ ఆవరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కశిరెడ్డి, సీఎం సోదరుడు తిరుపతిరెడ్డితో పాటు ఆర్మీ జవాన్లు, నాయకులు కుచేలుడిని సన్మానించారు. కార్యక్రమంలో విండో డైరెక్టర్ వెంకటయ్యగౌడ్, సంజీవ్‌కుమార్, ఎండీ ఆలీ, ఎర్రశ్రీను, కృష్ణ, జవాన్లు మట్ట చంద్రశేఖర్, శ్రీనూయాదవ్, తిర్పతి, వెంకటేశ్, పురుషోత్తం, గణేశ్, వెంకటయ్య , ఆంజనేయులు, రవూఫ్ తదితరులున్నారు.

ఆర్మీ జవాను సన్మానిస్తున్న ఎమ్మెల్యే, మాజీ జవాన్లు

మున్నూరుకాపు సంఘం సేవలు అభినందనీయం

మున్నూరు కాపు సంఘం సేవలు అభినందనీయమని ఉత్సవ కమిటీ బాధ్యులు హకీం సుదర్శన్, ఆకారపు విశ్వనాథం, బిల్ల కంటి హరిబాబు అన్నారు. సీతారామ స్వామి కల్యాణోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ తాలూకా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సుమారు 5వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మున్నూరు సంఘం తాలూకా అధ్యక్షుడు తీగల సుభాష్, సంఘం నాయకులను సన్మానించారు.

సిర్సనగండ్లకు ప్రత్యేక బస్సులు

కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 17 : కల్వకుర్తి టీఎస్ ఆర్టీసీడిపో నుంచి సిర్సనగండ్ల పుణ్యక్షేత్రానికి ప్రత్యేకంగా సర్వీసులు నడుపుతున్నట్లు డీఎం సుభాషిని బుధవారం తెలిపారు. సీతారామ చంద్రస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ముగిసేవరకు కల్వకుర్తి బస్టాండ్ నుంచి నడిపిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ప్రయాణికులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

- **జిల్లా అగ్నిమాపక శాఖాధికారి కృష్ణమూర్తి**

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న అగ్ని మాపక సిబ్బంది

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 17: వ్యాపారులు, సినిమా థియేటర్లు, భారీ భవనాల యాజమాన్యం అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా అగ్నిమాపక శాఖాధికారి కృష్ణమూర్తి అన్నారు. అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం నాగర్‌కర్నూల్ పట్టణ సమీపంలోని కొల్లాపూర్ చౌరస్తాలో ఓ ప్రైవేట్ దవాఖాన వద్ద సిబ్బందికి అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలి, ఎలాంటి ప్రమాదానికి ఏవిధంగా స్పందించాలనే విషయాలపై దవాఖాన సిబ్బందికి ప్రాక్టికల్‌గా వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దవాఖాన, సినిమా థియేటర్లు, మాల్స్, పెద్ద భవనాలకు తప్పనిసరిగా అగ్ని మాపకశాఖ నుంచి అనుమతులు తీసుకోవాలని సూచించారు. భారీ భవనాల చుట్టూ పైపు లైన్లతో కూడి హాజరీలు అమర్చుకోవాలని, ఆయా భవనాల ముందు భాగంలో డెక్‌రేటివ్ గ్లాస్‌లతో మూసివేయకుండా గాలి, వెలుతురు వచ్చేలా కిటికీలు ఏర్పాటు చేయాలన్నారు. ఆయా భవనాలు ముందు పెద్ద హోర్డింగ్‌లు ఏర్పాటు చేయకూడదని, 10 వేల లీటర్ల నీటి సామర్థ్యం గల ట్యాంకులను అమర్చుకోవాలని, నీళ్లు తోడటానికి అనువుగా మోటర్‌ను అమర్చుకోవాలన్నారు. భవనాలు వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉంటే దాని చుట్టూ సేఫ్టీ పెన్సింగ్ ఏర్పాటు చేసుకోవాలని, 45 లీటర్ల ఫోం ట్రాలీ, కంకరతో సోఫ్ పిట్ ఏర్పాటు చేసుకోవాలని, ఎమర్జెన్సీ లైట్లు, అధిక విద్యుత్ సరఫరా అయినప్పుడు విద్యుత్ సరఫరా నిలిచిపోయేలా సర్క్యూట్ బ్రేకర్లు అమర్చాలని, దవాఖానాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, హోటళ్లలో పనిచేసే సిబ్బంది కోసం ఆరు నెలలకోసారి ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. అగ్ని ప్రమాదం జరిగితే ఏవిధంగా బయటపడాలి, వినియోగదారులు, రోగులను ఎలా రక్షించాలనే అంశాలపై ఆరు నెలలకు ఒకసారి సిబ్బంది అందరూ రిహార్సల్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అగ్ని మాపక సిబ్బంది, దవాఖాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో జేబుదొంగలు

పోలీసుల అదుపులో ఉన్న పట్టుబడ్డ దొంగలు

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 17: జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన రాములోరి కల్యాణోత్సవ వేడుకల్లో చేతివాటం ప్రదర్శించేందుకు యత్నించిన జేబుదొంగలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై గోవర్ధన్ కథనం మేరకు జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల సీతా రామచంద్రస్వామి ఆలయంలో నిర్వహించిన సీతారాముల కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తుల నుంచి విలువైన వస్తువులు తస్కరించేందుకు యత్నిస్తున్న నలుగురు దొంగలను పోలీసులు గుర్తించారు. కల్యాణోత్సవానికి మున్సిపల్ పరిధిలోని పలు గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. జనంలో తచ్చాడుతున్న రెండు జంటలను పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. వారిని స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★KFC Hiring P/F Time Jobs in Hyd. SSC Pass, 18 yrs Abv. M&F. 13k with Food & Accom. PF/ Medical/ Bonus/ Incentive. Ph: 9392526486, 9704449461, 8688442326.
NT-136-All

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899
NT-311829

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794